# 1. వర్ణమాల - పారిభాషిక పదములు

1. నాశనం కానిది ఏది?

ఎ) అక్షరం  బి) పదం  సి) భాష  డి) డబ్బు

2. ఒక్కసారిగా ఉచ్ఛరించుటకు వీలైన ధ్వనిని ఏమంటారు?

ఎ) వాక్యం  బి) పదం  సి) వర్ణము  డి) భాష

3. ఒక్కసారిగా ఉచ్ఛరించుటకు వీలైన వర్ణ సముదాయాన్ని ఏమంటారు?

ఎ) వాక్యం  బి) అక్షరం  సి) వర్ణము  డి) ధ్వని

4. సంస్కృతంలో వర్ణములు ఎన్ని?

ఎ) 36  బి) 50  సి) 56  డి) 40

5. ప్రాకృత భాషలో వర్ణములు ఎన్ని?

ఎ) 40  బి) 50  సి) 36  డి) 56

6. అచ్చ తెలుగు భాషకు వర్ణములు ఎన్ని?

ఎ) 50  బి) 40  సి) 56  డి) 36

7. ఆంధ్ర భాషకు వర్ణములెన్ని?

ఎ) 56  బి) 50  సి) 40  డి) 36

8. ఆంధ్ర భాషకు వర్ణములు 55 అని చెప్పినది

ఎ) నన్నయ  బి) చిన్నయసూరి  సి) బహుజనపల్లి సీతారామాచార్యులు  డి) కేతన

9. వర్ణమాలలోని అచ్చుల సంఖ్య

ఎ) 15  బి) 15  సి) 12  డి) 16

10. హల్లులు ఎన్ని?

ఎ) 36  బి) 37  సి) 35  డి) 38

11. సున్నా, అరసున్న, విసర్గలను ఏమంటారు?

ఎ) ప్రాణులు  బి) అనుస్వారంలు  సి) విసర్గ  డి) ఉభయాక్షరములు

12. అచ్చులకు మరో పేరు?

ఎ) స్వరములు  బి) ప్రాణములు  సి) మొదటి రెండు  డి) వ్యంజనంలు

13. హల్లులకు గలపేర్లు?

ఎ) ప్రాణులు  బి) వ్యంజనములు  సి) ప్రాణులు,వ్యంజనములు  డి) స్వరములు

14. ఇతర సహాయము అక్కర లేకుండా పలుకబడేవి?

ఎ) వ్యంజనములు  బి) స్వరములు  సి) స్పర్శములు  డి) పదములు

15. ఎ, ఏ, ఒ, ఓ లను ఏమంటారు?

ఎ) వక్రములు బి) వక్రతమములు సి) స్థిరములు డి) సరళములు

16. కింది వాటిలో వక్రతమము ఏది?

ఎ) ఋ బి) ఏ సి) ఐ డి) ఒ

17. నోటిలోని కదలిక లేని భాగాలను ఏమంటారు?

ఎ) కరణం బి) నాలుక సి) స్థానం డి) దంత్యములు

18. 'కచటతప' లను ఏమంటారు?

ఎ) సరళములు బి) స్థిరములు సి) వర్గయుక్కులు డి) పరుషములు

19. అధునిక పరిభాషలో 'కచటతప' లను ఏమంటారు?

ఎ) పరుషములు బి) సరళములు సి) శ్వాసములు డి) నాదములు

20. 'గ జ డ ద బ' లను ఏమంటారు?

ఎ) సరళములు బి) పరుషములు సి) ఉష్మములు డి) అంతస్థములు

21. ఆధునిక పరిభాషలో 'గ జ డ ద బ' లను ఏమంటారు?

ఎ) శ్వాసములు బి) నాదములు సి) స్థిరములు డి) వక్రములు

22. పరుష, సరళములు కాక మిగిలిన హల్లులను ఏమంటారు?

ఎ) శ్వాసములు బి) స్థిరములు సి) నాదములు డి) అంతస్థములు

23. వర్గ పంచాక్షరములైన ఙ, ఞ, ణ, న, మ లను ఏమంటారు?

ఎ) అంతస్థములు బి) ఉష్మములు సి) పరుషములు డి) అను నాసికములు

24. 'య, ర, ల, వ' అను అక్షరములను ఏమంటారు?

ఎ) స్పర్శములు బి) అంతస్థములు సి) ఉష్మములు డి) దంత్యములు

25. శ, ష, స, హ అను అక్షరములను ఏమంటారు?

ఎ) తాలవ్యములు బి) ఊష్మములు సి) అను నాసికములు డి) కంఠ్యములు

26. అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ,ఔ లతో కూడిన చ, జ లను ఏమంటారు?

ఎ) ఓష్ఠ్యములు బి) తాలవ్యములు సి) దంత్యములు డి) కంఠ్యములు

27. ఇ, ఈ, ఎ, ఏ లతో కూడిన చ, జ లను ఏమంటారు?

ఎ) దంత్యములు బి) తాలవ్యములు సి) కంఠ్యములు డి) ఓష్ఠ్యములు

28. నోటిలో కదలిక కలిగిన నాలుక భాగమును ఏమంటారు?

ఎ) స్థానము బి) కరణము సి) స్పర్శము డి) ప్రయత్నము

29. వర్గంలోని రెండు, నాలుగు అక్షరాలను ఏమంటారు?

ఎ) వర్గయుక్కులు బి) మహా ప్రాణములు సి) మొదటిరెండు డి) అల్పప్రాణములు

30. క్రింది వాటిలో అల్పప్రాణములని వేటిని అంటారు?

ఎ) ఖ ఛ ఠ ధ ఫ బి) ఘ ఝ ఢ ధ భ సి) ఙ ఞ ణ న మ డి) క చ ట త ప

31. క నుంచి మ వరకు ఉన్న అక్షరాలను ఏమంటారు?

ఎ) అంతస్థములు బి) స్పర్శములు సి) తాలవ్యములు డి) ఉష్మములు

32. తుది వర్ణమునకు ముందున్న వర్ణమును ఏమంటారు?

ఎ) ద్రుతము బి) కళలు సి) ఉపధి డి) అవ్యయము

33. ఈ క్రింది వాటిలో 'విద్య' పదంలోని ఉపధ ఏది?

ఎ) వి బి) ద సి) ద్ డి) య్

**జవాబులు**

1) ఎ 2) సి 3) బి 4) బి 5) ఎ 6) డి 7) ఎ 8) సి 9) డి 10) బి11) డి12) సి13) సి14) బి
15) ఎ16) సి17) సి18) డి19) సి20) ఎ21) బి22) బి23) డి24) బి25) బి26)సి 27) బి28) బి
29) సి30) డి31) బి 32) సి 33) డి

SAKSHI